RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
మంగళవారం , సెప్టెంబర్ 22 , 2026

## పాత పాల్వంచలో ఘనంగా అన్నదానం



**పాల్వంచ, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):** పాత పాల్వంచలో గణేష్ నవరాత్రుల సందర్భంగా హెచ్ఎం యూత్, సనాతన ధర్మం యూత్ గణేష్ మండపాల ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమానికి హాజరైన బీఆర్ఎస్ నాయకుడు వనమా రాఘవేంద్రరావు మాట్లాడుతూ అన్నదానం మహోన్నతమైన సేవా కార్యక్రమమని, భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రుల వేడుకలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో 46వ డివిజన్ నాయకురాలు ముత్యాల ప్రవీణ్ శ్రీలత, 39వ డివిజన్ కార్పొరేటర్ గుణ చరిత్, 47వ డివిజన్ కార్పొరేటర్ జీవీఆర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముత్యాల రమణమూర్తి, ఏనుగుల శీను, ఆర్ఎంపీ శ్రీను, మాజీ ఉద్యోగుల చైర్మన్ ఎస్.కె. అన్వర్ పాషా, లక్ష్మీదేవిపల్లి శేషాద్రి వినోద్, అచ్చ నరేందర్, బొందుల శ్రీధర్, బీఆర్ఎస్ యువ నాయకుడు వాసుమల్ల గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈసం కన్నమ్మ కుటుంబాన్ని ఆదుకోవాలి

**- ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు వ్యవసాయ కార్మిక సంఘం వినతి**



**కొత్తగూడెం, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):** మిషన్ కాకతీయలో సాగుభూమి కోల్పోయిన ఆదివాసీ మహిళ ఈసం కన్నమ్మ కుటుంబానికి నష్టపరిహారం, పునరావాసం కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు రేపాకుల శ్రీనివాస్, మెరుగు సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం కొత్తగూడెం కలెక్టరేట్‌లో ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. భర్తను కోల్పోయి ముగ్గురు మానసిక వికలాంగులైన పిల్లలతో కన్నమ్మ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పట్టా భూమిని ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా తీసుకోవడంతో కుటుంబం రోడ్డున పడిందన్నారు. భూసేకరణ చట్టం--2013 ప్రకారం నష్టపరిహారం, పునరావాసం కల్పించి వెంటనే న్యాయం చేయాలని కోరారు.

## ఒకే కుటుంబంలో ముగ్గురు వికలాంగులు.. వృద్ధ తల్లి ఆవేదన

**- చలించిన వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి లెనీనా**



**కొత్తగూడెం, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):** ఇల్లందు మండలం రాఘబోయినగూడెం గ్రామానికి చెందిన ఈసం కన్నమ్మ కుటుంబంలో ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు మానసిక అంగవైకల్యంతో బాధపడుతున్నారు. భూ సమస్య పరిష్కారం కోసం సోమవారం కన్నమ్మ తన ముగ్గురు పిల్లలతో కలిసి కలెక్టరేట్‌కు వచ్చారు. వారిని చూసిన వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి లెనీనా చలించి, తన కార్యాలయానికి తీసుకెళ్లి రెండు టాయిలెట్ సైకిళ్లను అందజేశారు. త్వరలో వీల్‌చైర్లు కూడా అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మెరుగు సత్యనారాయణ లెనీనాను అభినందించారు.

## గల్లీ బాయ్ టీం ఆధ్వర్యంలో అన్నదానం



**కొత్తగూడెం, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):** పట్టణంలోని 29వ డివిజన్‌లో గణపతి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో గల్లీ బాయ్ టీం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మాచర్ల రాజకుమార్ పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వినాయకుడిని ప్రార్థించినట్లు తెలిపారు. గణేశ్ ఉత్సవాలను భక్తిశ్రద్ధ లతో, ఐకమత్యంతో నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు సత్తిరెడ్డి, యువత సభ్యులు జగదీష్, రాంబాబు, సమీర్, జమ్మూ, అస్లాం, శ్రీరామ్, బట్టి, మౌలాలి, మోహన్, రింకు, హేమంత్, ధనుంజయ్, దినేష్, వార్డు మహిళలు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సింగరేణి లాభాల్లో కార్మికులకు 35 శాతం వాటా ప్రకటించాలి

**- కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి**

**- సింగరేణి సీఎండీ, డైరెక్టర్ (పా)ను కలిసి వినతిపత్రం అందజేసిన ఐఎన్‌టీయూసీ నాయకులు**



**కొత్తగూడెం, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):** సింగరేణి సంస్థ ఆర్జించిన లాభాల్లో కార్మికులకు 35 శాతం వాటా ప్రకటించాలని, కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ అనుబంధ సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం సింగరేణి సీఎండీ, డైరెక్టర్ (పా)ను కలిసి కార్మికుల సమస్యలపై చర్చించింది. ఈ సందర్భంగా నాయకులు పలు ప్రధాన డిమాండ్లను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. సింగరేణి సంస్థ ఆర్జించిన లాభాల్లో కార్మికులకు 35 శాతం వాటా ప్రకటించాలని కోరారు. కార్మికుల వైద్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రతి నెలా మెడికల్ బోర్డు నిర్వహించాలని, అర్హులైన కార్మికులను మెడికల్ అన్‌ఫిట్‌గా ప్రకటించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో నిర్వహించిన మెడికల్ బోర్డుల నిర్ణయాలను పునఃసమీక్షించి, సంబంధిత కార్మికులకు మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో చర్చించి సింగరేణి కార్మికుల సొంతింటి పథకాన్ని సాధ్యమైనంత త్వరగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కార్మికులకు సంబంధించిన పెర్క్స్‌పై ఆదాయపు పన్ను మినహాయింపు అంశాన్ని దసరాలోపు పరిష్కరించాలని కోరారు. కార్మిక సంఘం ప్రతినిధులు ప్రస్తావించిన అంశాలపై సింగరేణి యాజమాన్యం సానుకూలంగా స్పందించిందని, సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిందని ఐఎన్‌టీయూసీ నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో ఐఎన్‌టీయూసీ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, ధర్మపురి, సమ్మయ్య, త్యాగరాజన్, జెట్టి శంకరరావు, జనరల్ సెక్రటరీలు వికాస్ కుమార్ యాదవ్, అక్రమ్, రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు దాస్, రఘుపతిరెడ్డి, రవీందర్‌రెడ్డి, రజాక్, రీజినల్ జనరల్ సెక్రటరీలు ఆల్బర్ట్, టైసన్ శ్రీనివాస్, కాంట్రాక్టు కార్మిక సంఘ నాయకులు రాపర్తి శ్రీనివాస్, పైరేమియా పాల్గొన్నారు.

## ఘనంగా అన్నదాన కార్యక్రమాలు

**గణేష్ మండపాల్లో భక్తులకు అన్నప్రసాదం పంపిణీ**

**పాల్గొన్న డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, కార్పొరేటర్ విమలాదేవి**





**పాల్వంచ, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):** పాల్వంచ పట్టణంలోని పలు ప్రాంతాల్లో సోమవారం గణేష్ నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని భక్తులకు అన్నప్రసాదం అందించారు. పాత పాల్వంచలోని రజక బజార్, తూర్పు బజార్‌లో సనాతన యూత్ ఆధ్వర్యంలో, ఆంజనేయస్వామి ఆలయం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో కొత్వాల శ్రీనివాసరావుతో పాటు కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి పాల్గొన్నారు. గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గణేష్ నవరాత్రుల సందర్భంగా భక్తిశ్రద్ధలతో అన్నదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమాల్లో పాత పాల్వంచ మాజీ కౌన్సిలర్ కొత్వాల సత్యనారాయణ, పైడిపల్లి జయలక్ష్మి, చెరుకు భాగ్యలక్ష్మి, ధర్మసోత్ నరేష్, గుణచరిత్, చింతా నాగరాజు, పైడిపల్లి మహేష్, బూసి శ్రీను, యాటా నాని, కొండూరి లక్ష్మణ్, షేక్ షఫీ, వీరకుమార్, నూకల అశోక్, సునీల్, సుధాకర్, గుర్రం వెంకటరత్నం, దేవి తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్‌లో జాతీయ స్థాయిలో రాణించాలి : మేయర్ మూడ్ గణేష్



**కొత్తగూడెం, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ ఒలింపిక్ జెండా ఊపి పరుగు పోటీలను ప్రారంభించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బాలబాలికలు అథ్లెటిక్స్‌లో రాణించి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. కఠోర శ్రమ, ఏకాగ్రతతో చిన్ననాటి నుంచే శిక్షణ పొందితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కే. మహీధర్ మాట్లాడుతూ ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఈ నెల 26న హనుమకొండలో జరిగే తెలంగాణ రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అథ్లెటిక్స్ కోచ్ డి. మల్లికార్జున్ రావు,




కోచ్‌లు ఎం. నాగరాజు, పి. నాగేందర్, జె. గిరిప్రసాద్, ఎస్‌కె. రియాజ్ పాషా, కిన్నెరసాని ప్రసాద్, ఐటీడీఏ అసిస్టెంట్ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకట్ నారాయణ, జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు మంజులాల్ పాల్గొన్నారు.

## విద్యానగర్‌లో ఘనంగా అన్నదానం

**అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కోనేరు చిన్ని**





**కొత్తగూడెం, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):** చుంచుపల్లి మండల పరిధిలోని విద్యానగర్ కాలనీలో గణేష్ నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) ప్రారంభించారు. మండపం నిర్వాహకుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కోనేరు సత్యనారాయణ మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రులను నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎస్. మధుసూదన్‌రావు, పౌలు, విద్యానగర్ కాలనీ పంచాయతీ ఉపసర్పంచ్ మురళి, భక్తులు, మండపం నిర్వాహకులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పలు గణేష్ మండపాలను సందర్శించిన కోనేరు చిన్ని





**కొత్తగూడెం, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) కొత్తగూడెం నియోజకవర్గంలోని పలు గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాల్వంచ 2వ డివిజన్ ప్రశాంత్‌నగర్, జగన్నాథపురం గ్రామంతో పాటు కొత్తగూడెంలోని 59, 60వ డివిజన్లలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా భక్తులతో మాట్లాడి ఉత్సవాల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమాల్లో డిప్యూటీ మేయర్ సిరిపురపు లలితకుమారి, కార్పొరేటర్లు మాలంపాటి భవిత కిరణ్, రావి రాంబాబు, భీమా శ్రీధర్, పాల్వంచ టౌన్ అధ్యక్షుడు నూకల రంగారావు, సర్పంచ్ బానోత్ అనిత, ఉపసర్పంచ్ పెండ్లి సత్యనారాయణరెడ్డి, జొన్నాడ కృష్ణ, మాలంపాటి కిరణ్‌కుమార్ చౌదరి, ఎస్. మధుసూదన్‌రావు, ధర్మపురి ప్రసాద్, తోట కృష్ణారెడ్డి, పెండ్లి రామిరెడ్డి, పిడతల ప్రభాకర్‌రెడ్డి, సాయికృష్ణ, మాలోత్ చంద్రు, మలిశెట్టి శేఖర్, తిప్పిరెడ్డి మహేందర్‌రెడ్డి, పెళ్లి కార్తిక్‌రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు, నాయకులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## పండుగలు సామరస్యానికి ప్రతీకలు

**- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):** పండుగలు కులమతాలకు అతీతంగా ప్రజలను ఏకం చేస్తూ సమాజంలో సామరస్యాన్ని, సోదరభావాన్ని పెంపొందించే వేదికలుగా నిలుస్తాయని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఐక్యతతోనే సమాజం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తుందని పేర్కొన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని రామవరం, రామాటాకీస్ ఏరియా, పాతకొత్తగూడెం, బూడిదగడ్డ తదితర ప్రాంతాల్లో వివిధ ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసిన గణేశ్ మండపాలను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్‌తో కలిసి సందర్శించారు. మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు తెలిపారు. కులమత భేదాలు లేకుండా అందరూ కలిసి పండుగలను నిర్వహించడం సమాజ ఐక్యతకు నిదర్శనమన్నారు. ఆధ్యాత్మిక భావన మనిషిని సన్మార్గంలో నడిపించడంతో పాటు పరోపకారం, సేవాభావాన్ని పెంపొందిస్తుందని అన్నారు. పేదలకు అండగా నిలవడం, ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు. గణేశ్ మండపాల నిర్వాహకులు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు అన్నదానం, ఇతర సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు యువత సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్యావంతులుగా ఎదిగి సామాజిక చైతన్యానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువతలో పెరుగుతున్న సామాజిక స్పృహ అభినందనీయమన్నారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో, బాధ్యతాయుతంగా నిర్వహించాలని కోరారు. ప్రజా సంక్షేమమే తన ధ్యేయమని, నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యక్రమాల్లో నాయకులు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, మునిగడప పద్మ, మునిగడప వెంకటేశ్వర్లు, బండి నర్సింహా, విసంశెట్టి విశ్వేశ్వరరావు, సునీత, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, భవాని, సాంబిరెడ్డి, మల్లేష్, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.





RNI NO APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana



# చింతకుంట కెనాల్ వద్ద ఉద్రిక్తత

### - నీటి విడుదలకు బీజేపీ ధర్నా.. నేతల అరెస్టు



**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
గణేశ్ నిమజ్జనోత్సవాల కోసం చింతకుంట కెనాల్‌లో నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు, కార్యకర్తలు చేపట్టిన ధర్నా ఉద్రిక్తతకు దారితీసింది. నిరసనకారులను పోలీసులు అడ్డుకుని అరెస్టు చేయడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో పోలీసులు లాఠీఛార్జ్ చేశారని బీజేపీ నాయకులు ఆరోపించారు. పోలీసులు కరీంనగర్ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్‌రావుతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ నిమజ్జన అవసరాల కోసం కనీసం అర టీఎంసీ నీటిని కెనాల్‌లోకి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నీటిని విడుదల చేసే వరకు ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. పోలీసుల లాఠీఛార్జ్‌ను ఖండించారు.

# ఒడిశా నుంచి గోవాకు కారులో గంజాయి అక్రమ రవాణా

### - ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితుల అరెస్ట్
### - రూ.24 లక్షల విలువైన సొత్తు స్వాధీనం



**ఘట్‌కేసర్/పోచారం, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):**
ఒడిశా నుంచి గోవాకు కారులో గంజాయి తరలిస్తున్న ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితులను ఉప్పల్ జోన్ ఎస్‌వోటీ, పోచారం ఐటీ కారిడార్ పోలీసులు అరెస్టు చేశారు. విశ్వసనీయ సమాచారంతో యమ్నంపేట సమీపంలోని పద్మనాభస్వామి ఆలయ ఆర్చ్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా మారుతి బలెనో కారులో తరలిస్తున్న 22 కిలోల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఒడిశాకు చెందిన అనిల్‌కుమార్ గౌడ, అవినాష్ శర్మలను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి గంజాయితో పాటు కారు, రెండు సెల్‌ఫోన్లు, ఒక కత్తిని స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ సుమారు రూ.24 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అరెస్టు చేసిన నిందితులను, స్వాధీనం చేసుకున్న వస్తువులను తదుపరి చర్యల కోసం పోచారం ఐటీ కారిడార్ పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నారాయణపురం రామాలయంలో మహా అన్నదానం





**తల్లాడ, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):**
తల్లాడ మండలం నారాయణపురం గ్రామంలోని కోదండ రామస్వామి ఆలయంలో వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా సోమవారం కోదండ రామస్వామి యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తల్లాడ సొసైటీ మాజీ చైర్మన్ రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి అన్నదానాన్ని ప్రారంభించారు. తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గరిడేపల్లి వెంకటేశ్వర్లు (జీవీఆర్), మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ ఈసూబ్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు రెడ్డెం నారాయణరెడ్డి, రెడ్డెం గోవర్ధన్‌రెడ్డి, రెడ్డెం సతీష్‌రెడ్డి, కమిటీ సభ్యులు వేమిరెడ్డి కృష్ణారెడ్డి, వేమిరెడ్డి నాగిరెడ్డి, రెడ్డెం రామకృష్ణారెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, వేమిరెడ్డి వెంకటరామిరెడ్డి (రాయుడు), యూత్ సభ్యులు వేమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, అర్చకులు పరాంకుష విఖనాచార్యులు, రాజశేఖర్‌రెడ్డి, శీలం వెంకటరెడ్డి, వేమిరెడ్డి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి వేడుకల్లో డాక్టర్ మట్టా దయానంద్







**తల్లాడ, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):**
కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆదివారం తల్లాడ పట్టణంలో పర్యటించి వివిధ గణేష్ మండపాల్లో నిర్వహించిన వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్నారు. కోడూరు రాము, సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు ఆధ్వర్యంలో, వాసవి కన్యకా పరమేశ్వరి ఫంక్షన్ హాల్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, యాస గురుస్వామి ఆధ్వర్యంలో, మల్లారం గ్రామంలో ఏర్పాటు చేసిన మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలపై గణేశుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. కమిటీ నిర్వాహకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ కుమార్‌ను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొడుగునూరు లక్ష్మారెడ్డి, జిల్లా కమిటీ నాయకులు, మండల కాంగ్రెస్ నాయ కులు, మహిళా సంఘాల నాయకులు, వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# దరఖాస్తులు సరే... పరిష్కారం జాడేది?




### గ్రీవెన్స్‌కు రాని అధికారులు... సమస్యల పరిష్కారంలో జాప్యం
### ప్రజావాణికి అధికారులు డుమ్మ కొడితే పరిష్కారమయ్యేదెలా?
### అధికారుల గైర్హాజరుతో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌పై పెరుగుతున్న ఒత్తిడి

**కొత్తగూడెం, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి)**
ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం... తమ సమస్యలు పరిష్కారమవుతాయనే ఆశతో ప్రజలు సమర్పించే దరఖాస్తులు... కానీ సంబంధిత అధికారులు అందుబాటులో లేకపోతే పరిస్థితి ఏమిటి? సమస్య చెప్పుకునేందుకు వచ్చిన ప్రజలకు అధికారి కనిపించకపోతే వారి గోడు ఎవరికి చెప్పుకోవాలి? దరఖాస్తు స్వీకరించిన తర్వాత దాని పరిష్కారం ఎప్పుడు? అనే ప్రశ్నలు ఇప్పుడు కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌లో వినిపిస్తున్నాయి.
ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని సంబంధిత విభాగాలకు పంపించి, నిర్ణీత సమయంలో పరిష్కరించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉంటుంది. అయితే ప్రజావాణి వంటి కార్యక్రమాలకు కీలక విభాగాల అధికారులు గైర్హాజరవుతున్నారనే ఆరోపణలు వస్తుండటంతో సమస్యల పరిష్కార ప్రక్రియపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ప్రజలొస్తున్నారు... అధికారులు రావడం లేదా?**
పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తమ సమస్యలతో ప్రజావాణికి వస్తున్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీలు, రోడ్లు, వీధిదీపాలు, అక్రమ నిర్మాణాలు, ఆస్తి పన్ను, భవన అనుమతులు, మున్సిపల్ స్థలాలకు సంబంధించిన అంశాలు, పార్కులు, చెత్త నిర్వహణ వంటి అనేక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రజలు దరఖాస్తులు సమర్పిస్తున్నారు.
అయితే సంబంధిత విభాగాల అధికారులు అందుబాటులో లేకపోవడం వల్ల దరఖాస్తులపై తక్షణ స్పందన కరవవుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజావాణి నిర్వహించడం మాత్రమే కాకుండా, అందులో వచ్చిన ప్రతి ఫిర్యాదును నమోదు చేసి, దాని పురోగతిని పర్యవేక్షించే వ్యవస్థ బలోపేతం కావాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**దరఖాస్తు తీసుకోవడమే పరిష్కారం కాదు**
ప్రజావాణిలో దరఖాస్తు స్వీకరించడం సమస్య పరిష్కారానికి తొలి అడుగు మాత్రమే. అసలు పరీక్ష ఆ తర్వాతే మొదలవుతుంది. ఫిర్యాదును ఏ విభాగానికి పంపించారు? బాధ్యుడైన అధికారి ఎవరు? స్థల పరిశీలన జరిగిందా? చర్యకు గడువు ఎంత? సమస్య పరిష్కారమైందా? లేదా తిరిగి ప్రజలు అధికారుల చుట్టూ తిరగాల్సిందేనా? అనే ప్రశ్నలకు సమాధానం ఉండాలి.
దరఖాస్తులు స్వీకరించి వాటిని ఫైళ్లలో ఉంచితే ప్రజావాణి ఉద్దేశమే దెబ్బతింటుందని పలువురు పేర్కొంటున్నారు. ప్రతి ఫిర్యాదుకు ఒక సంఖ్య కేటాయించి, దాని పరిష్కార స్థితిని ప్రజలకు తెలియజేసే పారదర్శక విధానం అవసరమని సూచిస్తున్నారు.

**మేయర్‌పై పెరుగుతున్న ఒత్తిడి**
మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజాప్రతినిధులు ఒకవైపు ప్రజలకు జవాబుదారీగా ఉండగా, పరిపాలనా వ్యవస్థను నడిపించే అధికారులు మరోవైపు కీలక పాత్ర పోషిస్తారు. ప్రజల సమస్యలపై మేయర్‌ను ఆశ్రయించే వారి సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, సంబంధిత అధికారులు స్పందించకపోవడం మేయర్‌పై అదనపు ఒత్తిడికి దారితీస్తున్నదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలు తమ సమస్యను చెప్పుకోవడానికి మేయర్‌ను కలిసినప్పుడు, దాన్ని పరిష్కరించాల్సిన శాఖాధికారులు అందుబాటులో లేకపోతే ప్రజాప్రతినిధులు కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. దీంతో అధికార యంత్రాంగం--ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయం మరింత కీలకంగా మారింది.

**ప్రజావాణికి కొత్త ప్రాణం పోయాలి**
ప్రజావాణి కార్యక్రమం ఒక సాధారణ ఫిర్యాదుల స్వీకరణ కేంద్రంగా కాకుండా ప్రజా సమస్యల పరిష్కార వేదికగా మారాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం ప్రతి వార్డు నుంచి వచ్చే ఫిర్యాదులను విభాగాల వారీగా వర్గీకరించి, సంబంధిత అధికారికి బాధ్యత అప్పగించి, పరిష్కారానికి గడువు నిర్ణయించాలి. అధికారుల గైర్హాజరుపై ఉన్నతాధికారులు దృష్టి సారించడంతో పాటు, ప్రజావాణికి తప్పనిసరిగా హాజరయ్యేలా స్పష్టమైన విధానం రూపొందించాల్సిన అవసరం ఉంది. పరిష్కరించిన ఫిర్యాదుల వివరాలను కూడా ప్రజలకు అందుబాటులో ఉంచితే జవాబుదారీతనం పెరుగుతుంది.

**సమస్య చెప్పడానికి వచ్చిన ప్రజలకు... సమాధానం ఎవరు?**
ప్రజావాణికి వచ్చిన వ్యక్తి తన సమస్యను చెప్పుకునేందుకు సమయం, ప్రయాణ ఖర్చు వెచ్చించి వస్తాడు. కానీ సంబంధిత అధికారి లేకపోవడంతో మరో రోజు రావాల్సి వస్తే అది ప్రజలకు అదనపు భారమే. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు, దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఇది మరింత ఇబ్బందికరంగా మారుతుంది. అందుకే ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించడం ఎంత ముఖ్యమో... వాటిని పరిష్కరించడం కూడా అంతే ముఖ్యమని పట్టణ ప్రజలు పేర్కొంటున్నారు. ప్రజావాణికి వచ్చిన దరఖాస్తుల సంఖ్య కాదు... పరిష్కారమైన సమస్యల సంఖ్యే ఆ కార్యక్రమం విజయానికి అసలు కొలమానం. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజావాణి వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేసి, అధికారులు--ప్రజాప్రతినిధులు సమన్వయంతో ప్రజల సమస్యలకు వేగంగా పరిష్కారం చూపాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# రఘునాథపురంలో ఘనంగా మహా అన్నప్రసాద వితరణ



**రాజపేట, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి విలేఖరి):**
రాజపేట మండలం రఘునాథపురంలోని పాత పోస్టాఫీసు సమీపంలో నిర్వహిస్తున్న 48వ వార్షిక గణేష్‌య నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం ప్రత్యేక పూజల అనంతరం మహా అన్నప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో వెంగల్‌దాస్ స్రవంతి- వెంకటేశం, వెంగల్‌దాస్ రమ్య -యాదగిరి, సిద్ధుల కవిత -శ్రీనివాస్, వెంగల్‌దాస్ హారిక--భాస్కర్, కానుగంటి సరస్వతి -శ్రీనివాస్, బల్ల మాధవి, బలరమ్య, ప్రవళిక, గణేష్, చెన్న, సుజనా, రాజు, శివయ్య, లక్ష్మణ్, లక్ష్మి, నరసింహులు, బోగ యశోద, గాంధాల మల్లేశం, పద్మ తదితరులతో పాటు కాలనీవాసులు, గ్రామ ప్రజలు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణికి తొమ్మిది దరఖాస్తు ఫారాలు

**చిగురుమామిడి సెప్టెంబర్ 21 ( తెలంగాణ వాణి విలేఖరి )**
కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం, చిగురు మామిడి మండల కేంద్రంలో ,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమానికి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రజావాణిలో దరఖాస్తులు చేసుకున్నవి, నెలలు గడుస్తున్న పరిష్కారం జరుగుతలేవని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీవీలల్లో చెప్తున్న, అధికారుల వద్ద ఏమి స్పందన లేదని, బాధితులు తెలుపుతున్నారు. సెల్ ఫోన్లలో, యూరియా బుక్ చేయడం, ఆపివేయాలని, భూమి పట్టా పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, వుంటే, రైతులకు యూరియా ఇవ్వాలని,వారు కోరారు. ఈ కార్యక్రమములో తాహసిల్ దార్, ఎంపీడీవో రామ్మోహన్, ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ ఇస్రాత్ సుల్తానా, హౌసింగ్ ఏఈ విజయలక్ష్మి, ఏపిఎం రజిత, వివిధ శాఖల అధికారులు, తదితరులు ,పాల్గొన్నారు.



# నేడు హోమ చూర్ణం, నెయ్యి పంపిణీ

### - గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు యెర్రా కామేష్



**కొత్తగూడెం, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):**
గణేష్ మండపాల నిర్వాహకులకు ఈరోజు ఉచితంగా హోమ చూర్ణం, ఆవు నెయ్యి పంపిణీ చేయనున్నట్లు గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు, న్యాయవాది యెర్రా కామేష్ తెలిపారు. సోమవారం వివేకానంద హైస్కూల్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండపాల నిర్వాహకులు ఈరోజు మధ్యాహ్నం 3 గంటల్లోగా పాఠశాలకు చేరుకుని పంపిణీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ నెల 25న ప్రకాశం స్టేడియంలో మధ్యాహ్నం 3 గంటలకు నిమజ్జన పూజలు నిర్వహించి, అనంతరం అక్కడి నుంచి శోభాయాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. సూపర్ బజార్ సెంటర్‌లో గణనాథులకు స్వాగత ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. నిర్వాహకులు శోభాయాత్రలో పాల్గొని సహకరించాలని కోరారు. సమావేశంలో కమిటీ గౌరవ అధ్యక్షులు పలివేల సాంబశివరావు, ఏ. లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి దారా రమేష్, మెరుగు చింతేశ్వర్, అవుటుపల్లి రాంబాబు, కుడిక్యాల సమ్మయ్య, ఆకుల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# వివాహిత అనుమానాస్పద మృతి

### భర్తే హత్య చేశాడని బంధువుల ఆరోపణ



**కీసర, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):**
కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలోని బండ్లగూడ లక్ష్మీనగర్‌లో మౌనిక అనే వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. భార్యాభర్తల మధ్య కొంతకాలంగా కుటుంబ కలహాలు జరుగుతున్నాయని, భర్త అశోక్ తరచూ ఆమెపై దాడి చేసేవాడని మృతురాలి బంధువులు ఆరోపించారు. మౌనిక శరీరంపై గాయాల గుర్తులు ఉండటంతో ఇది సహజ మరణం కాదని, హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించి ఉండవచ్చని బంధువులు అనుమానం వ్యక్తం చేశారు. వారి ఫిర్యాదు మేరకు కీసర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మౌనికకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పోస్టుమార్టం నివేదిక, దర్యాప్తు ఆధారంగా మృతికి అసలు కారణం వెల్లడయ్యే అవకాశం ఉంది.

# ఘనంగా పసుమర్తి పద్మ విహాన్ పుట్టినరోజు వేడుకలు

### 200 మంది విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ...!



**కల్లూరు, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):**
ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు లి"పసుమర్తి చందర్రావు", "దోసపాటి శ్రీనివాసరావుల" మనవడు "పసుమర్తి పద్మ విహాన్" (అమెరికా) పుట్టినరోజు వేడుకలు కల్లూరు పట్టణంలోని పీఎం శ్రీ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై, విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా 200 మంది పాఠశాల విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, గ్లాసులను పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కౌన్సిలర్లు దాసరి సుధారాణి, భూక్య రాంబాయి,ఉబ్బన రాంబాబు, గుండ్ల పుల్లారావు, యాస శ్రీకాంత్, వీరస్వామి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఉస్మాన్ పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు కాంగ్రెస్ నాయకుల ఆశీర్వాదం



**తల్లాడ, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):**
మండలంలోని అన్నారంగూడెం గ్రామానికి చెందిన గొడ్ల కృష్ణ--రమణమ్మ దంపతుల కుమార్తె మాధవి, ఎర్రుపాలెం గ్రామానికి చెందిన లింగాల కుటుంబరావు--కుమారి దంపతుల కుమారుడు నరేంద్ర వివాహం సోమవారం అన్నారుగూడెంలో జరిగింది. వివాహ వేడుకకు జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గోవిందు శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు దీవెల వెంకటేశ్వరరావు, మాజీ వి.డి.సి. చైర్మన్ మారెళ్ల మల్లికార్జునరావు, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తాళ్ల జోసెఫ్, నాయకులు యల్లంకి వెంకటయ్య, తాళ్ల వెంకట్ హాజరై నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గొడ్ల కృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులు ఇండ్ల రంగ, సుధ రమేష్, పులి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

RNI NO:APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి తెలుగు దినపత్రిక The Voice of Telangana
మంగళవారం , సెప్టెంబర్ 22 , 2026

# అన్నదానానికి అసలైన నిర్వచనం.. గజముఖ ఫ్రెండ్స్ యూత్ సేవాభావం



**శంకరపట్నం, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి)**
అన్నదానం అంటే ఎవరైనా ఏముందిలే అని కేవలం భోజనం పెట్టి చేతులు దులుపుకొని మేము అనిపించుకోవడం కాదు.. ఆకలితో అలమటించే వారికి పట్టెడన్నం అందించి, వారి కడుపు నింపి, క్షణకాలమైనా వారి ముఖంలో ఆనందం చూడటం. ఆకలి బాధను అర్థం చేసుకుని, అవసరమైన చోట ఆహారాన్ని అందించడం ద్వారా మానవత్వానికి అర్థం చెప్పడమే నిజమైన అన్నదానం. ఈ మహత్తర భావనకు ఆముదాలపల్లి గజముఖ ఫ్రెండ్స్ యూత్ చేపట్టిన సేవా కార్యక్రమం చక్కని ఉదాహరణగా నిలిచింది. వినాయక చవితి సందర్భంగా ఉత్సవాలు, అలంకరణలు, ఆర్భాటాలకు మాత్రమే పరిమితం కాకుండా.. సమాజంలో అవసరమైన వారికి అండగా నిలవాలనే సదుద్దేశంతో మండలంలోని ఆముదాల పల్లి గ్రామంలో సోమవారం గజముఖ ఫ్రెండ్స్ యూత్ ముందడుగు వేసింది. 27వ విఘ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 20న జమ్మికుంటలోని స్పందన అనాథ ఆశ్రమాన్ని సందర్శించి, అక్కడి అనాథ పిల్లలకు స్వయంగా భోజనం వడ్డించి అన్నదానం చేయడం ద్వారా తమ సేవాభావాన్ని చాటుకున్నారు.తమ కోసం ఖర్చు చేసే ప్రతి రూపాయిలో కొంత భాగాన్ని ఆకలితో ఉన్నవారి కోసం వెచ్చిస్తే.. అదే నిజమైన పండుగ స్ఫూర్తి. దేవుడికి నైవేద్యం సమర్పించడం ఎంత పవిత్రమో.. ఆకలితో ఉన్న మనిషికి ఆహారం అందించడం కూడా అంతే పవిత్రమైన కార్యం. అందుకే "ఆకలితో ఉన్న మనిషి కడుపు నింపడం కూడా ఒక పూజే" అనే సందేశాన్ని గజముఖ ఫ్రెండ్స్ యూత్ తమ ఆచరణ ద్వారా చాటి చెప్పింది.అనాథ ఆశ్రమంలోని చిన్నారులకు భోజనం వడ్డిస్తున్న సమయంలో యువతలో కనిపించిన ఆప్యాయత, పిల్లల ముఖాల్లో వెల్లివిరిసిన ఆనందం.. ఈ సేవా కార్యక్రమానికి మరింత విలువను తెచ్చాయి. ఒక పూట భోజనం అందించడం చిన్న విషయంలా కనిపించినా.. ఆ క్షణంలో ఆకలి తీర్చుకున్న వారికి అది ఎంతో గొప్ప అనుభూతి. అందుకే అన్నదానం అంటే ఇదే.. ఆకలికి అలమటించే వారికి అండగా నిలవడం, పట్టెడన్నం దొరకని వారికి ఆహారం అందించడం, కడుపు నింపి మనసుకు సంతృప్తిని కలిగించడం.వినాయక చవితి వేడుకలను భక్తితో నిర్వహిస్తూనే.. ఆ భక్తిని సేవగా మార్చిన గజముఖ ఫ్రెండ్స్ యూత్‌ను అభినందించాల్సిందే. గణనాథుడి ఆశీస్సులతో ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తూ, సమాజంలో సేవా స్ఫూర్తిని పెంపొందించాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.
వినాయకుడి విగ్రహానికి పూలతో పూజ చేయడం భక్తి అయితే.. ఆకలితో ఉన్నవారి కడుపు నింపడం మానవత్వం. ఆ మానవత్వాన్ని ఆచరణలో చూపించిన గజముఖ ఫ్రెండ్స్ యూత్‌కు అభినందనలు. వారి సేవా స్ఫూర్తి మరెందరో యువతకు ఆదర్శంగా నిలవాలని కోరుకుందాం.

## గ్రామ సమస్యలపై కలెక్టర్‌కు వినతి పత్రం



**రాజాపేట సెప్టెంబర్ 21 (తెలంగాణ వాని విలేకరి)**
రాజాపేట మండల కేంద్రంలోని రేణిగుంట గ్రామానికి చెందిన సర్పంచ్ కర్రె వెంకటేశం సోమవారం రోజున గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ భాస్కర్ రావుకు సమస్యలపై వినతి పత్రం అందజేశారు.

## దళిత జర్నలిస్టుల ఫోరం డివిజన్ అధ్యక్షుడిగా ముడి లింగమయ్య



**గుండ్లపల్లి( డిండి )సెప్టెంబర్ 21( తెలంగాణ వాణి ప్రతినిధి )**
గుండ్లపల్లి (డిండి )మండలం చెరుకుపల్లి గ్రామానికి చెందిన ముడి లింగమయ్య ను దళిత జర్నలిస్టుల ఫోరం దేవరకొండ డివిజన్ అధ్యక్షుడిగా నియమించడం జరిగింది.ఈ ఎన్నిక దళిత జర్నలిస్టుల ఫారం రాష్ట్ర అధ్యక్షులు కాశపోగు జాను, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ డేవిడ్ నియామకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముడి లింగమయ్య మాట్లాడుతూ దేవరకొండ డివిజన్ లోని దళిత జర్నలిస్టుల సమస్యల కొరకు పోరాడుతారని తెలియజేశారు. దళిత జర్నలిస్టులు అందరిని కలుపుకొని ప్రతి మండలంలో కమిటీ వేస్తూ దళిత జర్నలిస్టుల ఫోరం కృషి కి పనిచేస్తానని తెలియజేశారు.

## గురుకులాల్లో నాసిరకం సరుకుల పంపిణీ అరికట్టాలి : గ్యార యాదగిరి

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
గురుకుల విద్యార్థులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని, నాసిరకం సరుకుల సరఫరాను అరికట్టాలని ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు గ్యార యాదగిరి కోరారు. ఈ మేరకు తల్లిదండ్రుల ప్రతినిధులతో కలిసి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. సరుకుల నాణ్యత, ధరలపై క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి, అక్రమాలు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాగుల జ్యోతి, ఆకులపల్లి శీను, వంటిపాక సుష్మ, శంకర్, రామావత్ బాలు నాయక్, డేవిడ్ రాజ్, సైదాచారి, అందుగుల నాగరాజు, రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుడి సేవలో కాంగ్రెస్ నేతలు



**- నాగారం డివిజన్‌లో ఘనంగా గణేష్ మండపాల సందర్శన.. భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు**

**నాగారం సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):**
వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా నాగారం డివిజన్ పరిధిలో గణేష్ భక్తి సందడి నెలకొంది. వివిధ కాలనీల్లో కొలువుదీరిన గణనాథుడి మండపాలను కాంగ్రెస్ నాయకులు సందర్శించి, భక్తులతో కలిసి ఉత్సవాల్లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆయా గణేష్ మండపాల నిర్వాహకులను కలిసి ఉత్సవాల నిర్వహణ, ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. భక్తులతో కలిసి ఆధ్యాత్మిక వాతావరణంలో గణేష్ ఉత్సవాల్లో పాల్గొని సందడి చేశారు.
వినాయకుడి ఆశీస్సులతో నాగారం డివిజన్ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని నాయకులు ఆకాంక్షించారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న మండపాల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాగారం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు భూమయ్య యాదవ్, కౌకుట్ల జీవన్ రెడ్డి, వంగేటి పర్వత్ రెడ్డి, దొడ్డి బాల నరసింహ, శ్రీశైలం, చీరా గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## వార్షికోత్సవం సందర్భంగా గోవులకు, పేద విద్యార్థులకు చేయూత





**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
చేయూత గ్రూపు వార్షికోత్సవ కార్యక్రమాల్లో భాగంగా సభ్యులు బోధన్ డివిజన్ రుద్రూర్ మండలం అంబం (ఆర్)లోని శ్రీ ఆంజనేయ గోశాలను, కోటగిరి మండలం ఎక్లాస్పూర్ సమీపంలోని శ్రీ గుమ్మడి ఫౌండేషన్ గోశాల, పేద విద్యార్థుల ఆశ్రమాన్ని సందర్శించారు. గోశాలల్లో గోవులకు బెల్లం, పచ్చి శనగపప్పు, క్యారెట్లు, అరటిపండ్లు అందించి, గోశాలల అభివృద్ధికి తమవంతు సహకారం అందించారు. అనంతరం ఆశ్రమంలోని 19 మంది విద్యార్థులకు భగవద్గీత గ్రంథాలు, టవల్స్, ఎగ్జామ్ ప్యాడ్లు, నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, అరటిపండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. చేయూత గ్రూపు వ్యవస్థాపకులు నందల శంకర్ ఆధ్వర్యంలో సిందే సురేష్, బోడ నరహరి, భేతి సాయిలు, మురళి పాల్గొన్నారు. అంబం గోశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు, సర్పంచ్ కుర్లెపు గంగాధర్తో పాటు కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమానికి సహకరించారు.

# గణపతి మండపంలో భక్తిశ్రద్ధలతో మహా అన్నసమారాధన





**టేకులపల్లి, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):**
టేకులపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ గణపతి మండపంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహా అన్నసమారాధన నిర్వహించారు. దాత నెల్లూరి ధనమ్మ సహకారంతో నిర్వహించిన అన్నదానాన్ని సర్పంచ్ బోడా బాలు నాయక్ ప్రారంభించి భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా బోడా బాలు నాయక్ మాట్లాడుతూ అన్నదానం అత్యంత పవిత్రమైన సేవ అని, కార్యక్రమానికి సహకరించిన దాత నెల్లూరి ధనమ్మతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్థానిక యువకులు, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీరామ కృష్ణ సాయి మందిరంలో మహా మంగళ నీరాజన సేవ



**రాజాపేట సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి విలేకరి)**
రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో చర ప్రతిష్ట చేసిన నవరాత్రి ఉత్సవాల వినాయక స్వామివారికి సోమవారం విశేష పూజలు తెలిపారు. ఆలయ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రధాన అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ మంత్రోచ్చారణలతో పూజలు నిర్వహించారు. ఇమ్మడి శ్రీనివాసులు రమాదేవి పుణ్య దంపతులు పూజలో పాల్గొని శ్రీ స్వామివారికి కరెన్సీ నోట్లు, గరిక మాల ప్రత్యేక పూలమాల స్వామి వారి మెడలో వేసి మొక్కులు చెల్లించుకోగా పాల్గొన్న మహిళలతో మహా మంగళ నీరాజనం సేవ కార్యక్రమం నిర్వహించారు. 21 మంగళహారతి పాటలను పాడి స్వామివారికి పూజలు చేశారు. తర్వాత తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వచనం ఇచ్చారు.

## నూతన వధూవరులకు కాంగ్రెస్ నాయకుల ఆశీర్వాదం



**తల్లాడ, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):**
మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన గొడ్ల కృష్ణ--రమణమ్మ దంపతుల కుమార్తె మాధవి, ఎర్రుపాలెం గ్రామానికి చెందిన లింగాల కుటుంబరావు--కుమారి దంపతుల కుమారుడు నరేంద్ర వివాహం సోమవారం అన్నారుగూడెంలో జరిగింది. వివాహ వేడుకకు జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గోవిందు శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు దీవెల వెంకటేశ్వరరావు, మాజీ వి.డి.సి. చైర్మన్ మారెళ్ల మల్లికార్జునరావు, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తాళ్ల జోసెఫ్, నాయకులు యల్లంకి వెంకటయ్య, తాళ్ల వెంకట్ హాజరై నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గొడ్ల కృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులు ఇండ్ల రంగ, సుధ రమేష్, పులి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గల్లీ బాయ్ టీం ఆధ్వర్యంలో అన్నదానం



**కొత్తగూడెం, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి):**
పట్టణంలోని 29వ డివి జన్‌లో గణపతి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో గల్లీ బాయ్ టీం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ కౌన్సి లర్ మాచర్ల రాజకుమార్ పాల్గొని భక్తులకు అన్న దానం చేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు ప్రజలం తా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వి నాయకుడిని ప్రార్థించినట్లు తెలిపారు. గణేశ్ ఉత్సవాలను భక్తిశ్రద్ధ లతో, ఐకమత్యంతో నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు సత్తిరెడ్డి, యువత సభ్యులు జగదీష్, రాంబాబు, సమీర్, జమ్మూ, అస్లాం, శ్రీరామ్, బట్టి, మౌలాలి, మోహన్, రింకు, హేమంత్, ధనుంజయ్, దినేష్, వార్డు మహిళలు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘంలో ఘనంగా గణేష్ పూజ



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 21 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఎల్లారెడ్డి పట్టణ పద్మశాలి సంఘ భవనంలో కుంకుమార్చన, గణేష్ పూజ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు విద్య రవి కుమార్, ప్రధాన కార్యదర్శి పద్మ కాశీరాం, గణేష్ మండలి అధ్యక్షుడు షేర్ల సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శి నాగుల ఈశ్వర్, కోశాధికారి తాటిశెట్టి శ్రీనివాస్, మహిళా కమిటీ అధ్యక్షురాలు నామ విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి తమ్మల లాస్య, కమిటీ సభ్యులు, పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.